క్లుప్తంగా

సీపీఎం జాతీయ మహాసభలకు జిల్లా ప్రతినిధులు

ఖమ్మం మామిళ్లగూడెం: సీపీఎం అఖిల భారత 24వ మహాసభలు ఈనెల 2 నుంచి 6 వరకు తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరగనున్నాయని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ సభలకు జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతితో పాటు తాను హాజరుకానున్నామని వెల్లడించారు. అలాగే, సభల చివరి రోజైన 6న జరిగే బహిరంగ సభ, రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతుకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

సన్మానం

ఖమ్మం సహకారనగర్: రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వేపాస్‌లను పునరుద్ధరించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వేమంత్రిని కోరటంపై వివిధ యూనియన్ల నాయకులు సోమవారం వేర్వేరుగా ఎంపీ రవిచంద్రను నగరంలోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమాల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు కె.రాంనారాయణ, వనం వెంకటేశ్వర్లు, మాటేటి వేణుగోపాల్, నలజాల వెంకట్రావు, టీజేఎఫ్ నాయకులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, వెన్నబోయిన సాంబశివరావు, రజనీకాంత్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సభ్యులకు..



చైర్మన్ చంద్రమోహన్ దంపతులకు సన్మానం

ఖమ్మం మామిళ్లగూడెం: వివాహం జరిగి 50 వసంతాలు పూర్తి చేసుకున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సభ్యుల దంపతులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం సంఘం కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, డాక్టర్ విజయలక్ష్మి దంపతులను కూడా సత్కరించారు. వైస్‌చైర్మన్ ఆర్.రవీంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సాదినేని జనార్దన్‌రావు, సూర్యప్రకాష్ రావు, శ్రీహరి, జల్లా వెంకటేశ్వర్లు, ఏ గోవర్ధన్ రావు, కేదాసు నరసయ్య, నాగేశ్వరరావు, అనాసి రాధాకృష్ణ, తాత రాఘవయ్య, ఓం నమశ్శివాయ, భిక్షమయ్య, జానాబాయి, లక్ష్మయ్య, సరోజిని, శ్రీహరి, అన్నపూర్ణ, జగన్‌మోహన్, హైమావతి, పిచ్చయ్య, భద్రమ్మ, పూర్ణచంద్రరావు, లక్ష్మి నరసమ్మ, లక్ష్మీనారాయణ, శీతారామయ్య, సోమశేఖర్, సూర్యకళ, కృష్ణ, వెంకటనర్సమ్మ, గణపతిరాజు, నాగమణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభినందన

ఖమ్మం వన్‌టౌన్: తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా సుస్మితను మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు సోమవారం అభినందించారు. సుస్మితను తల్లిదండ్రులను సన్మానించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కోర్టు
వినోద	మ్యాడ్ స్క్వేర్, ఛావా
సాయిరాం	వీర ధీర శూర
ఆదిత్య	రాబిన్‌హుడ్
శ్రీనివాస	ఎల్2: ఎంపురాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	4
వంకాయ	34		20
బెండకాయ	24	పాలకూర	4
పచ్చిమిర్చి	30		20
కాకర	44	చుక్కకూర	4
బీర	50		20
దొండ	28	తోటకూర	4
పొట్లకాయ	40		10
చిక్కుడు	90	గోంగూర	3
గోరుచిక్కుడు	54		20
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	44		25
క్యారెట్	36	పుదీన	1
బీట్‌రూట్	30		20
క్యాప్సికం	48	-ఖమ్మం వ్యవసాయం	



ఈద్.. సంబురం..

ఘనంగా రంజాన్

- మసీదుల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

రంజాన్ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలంతా ఈద్గాల వద్దకు చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మతపెద్దలు పవిత్ర ఖురాన్ గ్రంథంలోని ప్రవచనాలను చదివి వినిపించారు. ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీకన్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తదితర ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రార్థనల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. విందులకు హాజరయ్యారు.

– సాక్షి నెట్‌వర్క్



గొల్లగూడెం ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు




ఖమ్మంరూరల్: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి తుమ్మల



రంజాన్ విశిష్టతను వివరిస్తున్న ఇమామ్



ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు..



ఖమ్మంమయూరిసెంటర్: విందుకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ



తిరుమలాయపాలెం: జింకలగూడెంలో..



కామేపల్లిలో..



నేలకొండపల్లి: కోరట్లగూడెంలో..



కూసుమంచి: నాయకన్‌గూడెంలో..



ఈద్గాకు ప్రార్థనలకు వస్తున్న ముస్లింలు

వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన



కూసుమంచి: నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లింలు



ఖమ్మంలోని గొల్లపుడి ఈద్గావద్ద..

కూసుమంచి: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ స్థిరాస్తులపై కన్నేసి వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతుందని ముస్లిం మతపెద్దలు అన్నారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం కూసుమంచిలో ముస్లింలు నిరసన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింలపై వివక్షత చూపుతుందని, ముస్లింలను అణగదొక్కేందుకు, వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ముస్లిం పెద్దలు విమర్శించారు.

వైభవంగా బ్రహ్మోత్సవ పూజలు



కలశ పూజ నిర్వహిస్తున్న అర్చకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ యూపీహెచ్ కాలనీలో శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి దేవాలయ 21వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం 108 కలశాలతో అభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు నరిగిరినాథుని రామాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అర్చకుడి నియామకం



విధుల్లో చేరుతున్న అర్చకుడు కేశవాచార్యులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని కమాన్ బజార్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఖాళీగా ఉన్న అర్చక పోస్టును దేవాదాయ, ధర్మాదాయ శాఖ భర్తీ చేసింది. ఇటీవల ఆలయంలో ఓ అర్చకుని పోస్టు ఖాళీ కావటంతో కేశవాచార్యులను ఆలయంలో అర్చకుడిగా నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం ఆలయంలో ఈవో వేణుగోపాలచార్యులకు తన నియామకపు పత్రాన్ని అందించి సీనియర్ అర్చకుల సమక్షంలో విధుల్లో చేరారు.

ముగిసిన కోటమైసమ్మ జాతర

కామేపల్లి: మండలంలోని కొత్తలింగాల శ్రీ కోటమైసమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగగా చివరి రోజైన సోమవారంతో జాతర ముగిసింది. ఆలయ పూజారి పుల్లయ్యశర్మ ఆధ్వర్యాన విఘ్నేశ్వరపూజ, మంత్రపుష్పం, మండప పూజ, కలశం ఉద్వాసన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం దేవాదాయశాఖ సహాయ కమిషనర్ వీరస్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడుకు చెందిన గుడిబండ్ల రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద అయిన ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ హెల్పింగ్ హాండ్స్ మిత్రబృందం సభ్యులు సోమవారం రూ.5,500 ఆర్థికసాయం అందజేశారు.

అ‘పూర్వ’ ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న నాటి గురువులు, పూర్వ విద్యార్థులు

కూసుమంచి: జీళ్లచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000–01 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 25 సంవత్సరాల తరువాత వారు ఒకచోట కలుసుకుని నాటి తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. అప్పటి గురువులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తామని ప్రకటించారు.

సీతారాముల కల్యాణం పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ వద్దిరాజు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం రాపర్తినగర్‌లోని శ్రీమత్ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ రామనవమి సందర్భంగా జరిగే కల్యాణోత్సవ పోస్టర్లను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ-వరలక్ష్మి సోమవారం ఎంపీని కలిసి కల్యాణోత్సవానికి ఆహ్వానించగా ఆయన పోస్టర్లు ఆవిష్కరించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కాగా, రంజాన్ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలోని పలువురు ముస్లిం ప్రముఖుల ఇళ్లకు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు వారి ఆతిథ్యం స్వీకరించారు. ఎండీ.ఖమర్, మగ్బూల్, షౌకత్ అలీ, నజీముద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, తోట రామారావు, ఎండీ.అసద్, ముతహార్, అక్రమ్ అలీ, తౌసిఫ్, ఫజల్, ఆదిల్ పాషా, సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఏదులాపురంలో సమస్యలు పరిష్కరించాలి



శ్రీనివాసరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: ఏదులాపురం మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలపై నూతనంగా ఎన్నికైన ఉద్యోగుల సంఘం కమిటీ సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా కమిషనర్‌ను సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం గౌరవాధ్యక్షుడు ఊడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని వివిధ కాలనీల్లో తిష్ట వేసిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, రాజకీయాలకు అతీతంగా కమిటీ పని చేస్తుందన్నారు. నాయకులు వై. శ్రీనివాసరావు, మల్లయ్య, జగన్నాథం, శివరామకృష్ణ, రమేష్, వెంకటేశ్వర్లు విజయ్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖమ్మం వన్‌టౌన్: ఇటీవల ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకులు, సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ముస్తఫానగర్ 18 వ డివిజన్‌లో ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ నీరజ, సాధు రమేష్ రెడ్డి ఉన్నారు.

సమరయోధురాలి కుటుంబానికి ..

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడుకు చెందిన స్వాతంత్ర సమరయోధురాలు పల్లెబోయిన పుల్లమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె సంతాప సభ సోమవారం నిర్వహించగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని నివాళులర్పించి, పుల్లమ్మ కుటుంబీకులు పల్లెబోయిన చంద్రం, రవి, భారతి తదితరులను పరామర్శించారు. మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుతో పాటు సాధు రమేష్‌రెడ్డి, మేకల మల్లిబాబుయాదవ్, చిలకల వెంకటనరసయ్య, చిత్తారు సింహాద్రి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, కమర్తపు మురళి, వాకధాని పుల్లారావు, అల్లిక అంజయ్య, కోటయ్య, ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు..

తిరుమలాయపాలెం: మండలంలోని చంద్రుతండా మాజీ సర్పంచ్ బోడ మంచానాయక్ తండ్రి ఫకీరా సోమవారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న, రఘురాం, ఆర్మి రవి, కృష్ణ ఉన్నారు.

పార్కింగ్‌కు శాశ్వత పరిష్కారం

పెద్దాస్పత్రి వెనుక రెండెకరాల కేటాయింపు

- చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం
- త్వరలోనే కొత్త స్థలంలో పార్కింగ్




ఆస్పత్రి వెనుక పార్కింగ్ కోసం కేటాయించిన స్థలం

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో పార్కింగ్ సమస్య చాలా ఏళ్లుగా వేధిస్తోంది. ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేస్తుండటంతో రోగులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎల్. కిరణ్‌కుమార్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో పెద్దాస్పత్రిలోని వెనుకభాగంలో రెండెకరాల స్థలం కేటాయించారు.

తీరనున్న సమస్య..

పెద్దాస్పత్రిలో పార్కింగ్ నిర్వహణ బాధ్యతలను స్తంభాద్రి పట్టణ దివ్యాంగుల సమాఖ్యకు అప్పగించారు. నిత్యం పది మంది దివ్యాంగులు వాహనదారుల నుండి రుసుము వసూలు చేస్తుంటారు. అందరూ దివ్యాంగులు కావటంతో వారిపై వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమకు నచ్చిన చోట వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. సుమారు 20 ఎకరాల స్థలం ఉన్న ఆసుపత్రిలో ప్రత్యేక పార్కింగ్ లేకపోవటంతో ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేస్తున్నారు. ఈ పరిస్థితిపై నిత్యం ఫిర్యాదులు వస్తుండటంతో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆస్పత్రి వెనుక రెండెకరాల స్థలాన్ని చదును చేయించారు. దాని చుట్టూ ఫెన్సింగ్ వాల్ నిర్మిస్తున్నారు. అలాగే మట్టి కనిపించకుండా ప్రత్యేక గ్రావెల్ వేయనుండగా రెండు వారాల్లో పార్కింగ్ అందుబాటులోకి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపిస్తున్నారు.

సమస్యకు శాశ్వత పరిష్కారం



పార్కింగ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తోంది. పార్కింగ్ సమస్య చానా ఏళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తుంది. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లటంతో ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఆస్పత్రి వెనుకభాగాన రెండెకరాల స్థలాన్ని కేటాయించాం. దాన్ని చదును చేయించి చుట్టూరా ఫెన్సింగ్ వాల్ నిర్మిస్తున్నాం. రెండు వారాల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

– ఎల్. కిరణ్‌కుమార్, ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్

ఏళ్ల తరబడి ఇబ్బంది..

పెద్దాస్పత్రిలో యేళ్లుగా పార్కింగ్ సమస్య ఇబ్బంది పెడుతోంది. ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు వారి వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తుండటంతో ఆస్పత్రి ఆవరణంతా గందరగోళంగా తయారవుతోంది. సరైన పర్యవేక్షణ లేకపోవటంతో, దీనికి తోడు పార్కింగ్ నిర్వహణ దివ్యాంగుల గ్రూపునకు ఇవ్వటంతో వారిని వాహనదారులు పట్టించుకోకుండా ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్క్ చేస్తున్నారు. దీంతో ఆవరణమంతా వాహనాలతో నిండిపోయి రోగులకు ఇబ్బందిగా మారింది. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, కార్లతో ఆసుపత్రి నిత్యం రద్దీగా ఉంటోంది. దీనికి తోడు 102,108 వాహనాలు నిత్యం రోగులను తీసుకెళ్లటం, వైద్య సేవలకు తీసుకురావటం చేస్తుంటాయి. దీంతో ఒక్కోసారి ఆస్పత్రిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.



అస్తవ్యస్తంగా పార్క్ చేసిన వాహనాలు